# "National Integration Day"

# In view of Sardar Vallabhbhai Patel Birth Anniversary

## On 31st October 2016



Welcoming the Guests on to the dais by
Sri. V. Seshagiri Rao, NSS Officer



Guests at the Seminar Hall



Dr. V. Narayana Rao, Principal addressing the students



Students listening





**Jampa Krishna Kishore,** State Convenor- Jana Vignana Vedika giving his message



Memento presentation to Jampa Krishna Kishore, State Convenor- Jana Vignana Vedika

## Paper Clippings



### సమైక్యతా స్ఫూర్తితో ముందుకుసాగాలి

హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు

**వన్‌టౌన్ :** సర్దార్ వల్లభభాయ్ పటేల్ సమైక్యతా స్ఫూర్తిని కొనసాగించేందుకు అందరూ పాటు పడాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపా కృష్ణకిషోర్ అన్నారు. పాతబస్తీలోని కాకరపర్తి భావ నారాయణ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) విభాగాల ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఆ కళాశాల ప్రాంగణంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జంపా కృష్ణకిషోర్ మాట్లాడుతూ వల్లభభాయ్‌పటేల్ స్వాతంత్ర్య సమరయోధునిగా, రాజకీయ వేత్తగా, కేంద్ర మంత్రిగా దేశాభ్యున్నతికి విశేషమైన సేవలందించారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి వివిధ రాష్ట్రాల్లో ఉన్న వందలాది సంస్థానాలను అఖండ భారతదేశంలో విలీనం చేయటంలో ఆయన నిర్వహించిన పాత్ర అమోఘమన్నారు. సర్దార్ పటేల్ చూపిన బాటలో దేశ సమైక్యత కోసం అందరూ ప్రయాణం చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ పటేల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నైజాం సంస్థానాన్ని విలీనం చేయటంలో అమోఘమైన చాతుర్యాన్ని ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శేషగిరిరావు స్వాగతం పలకగా, యూనిట్-1 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.సాంబశివరావు వందన సమర్పణ చేశారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.భాగ్యకుమార్, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Tue, 01 November 2016
epaper.andhrajyothy.com//c/14370612



### సమైక్యతా స్ఫూర్తిని కొనసాగించండి

మాట్లాడుతున్న జంపా కృష్ణకిషోర్

**వన్‌టౌన్, అక్టోబర్ 31 (కెఎన్‌ఎన్) :**సర్దార్ వల్లభాయ్ పటేల్ సమైక్యతా స్ఫూర్తిని కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపా కృష్ణకిషోర్ చెప్పారు. పాతబస్తీలోని కెబియన్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) విభాగాల ఆధ్వర్యంలో జాతీయసమైక్యతా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జంపా మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధులుగా, రాజకీయవేత్తగా, కేంద్ర మంత్రిగా దేశాభ్యున్నతికి విశిష్టమైన సేవలందించినట్లు వివరించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటికి వివిద రాష్ట్రాల్లో ఉన్న వందలాది సంస్థానాలను అఖండ భారత దేశంలో విలీనం చేయటంలో ఆయన నిర్వహిచిన పాత్ర అమోఘమన్నారు. కేంద్ర మంత్రిగా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేసారన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 అధికారి వి. శేషగిరిరావు, యూనిట్ 1 అధికారి ఎం. సాంబశివరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. భాగ్యకుమార్, డైరక్టర్ జె. పాండురంగారావు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Tue, 01 November 2016
epaper.prabhanews.com//c/14371916



### సమైక్యతా స్ఫూర్తిని కొనసాగించాలి

**ప్రజాశక్తి - వన్‌టౌన్**

సర్దార్ వల్లభాయ్ పటేల్ సమైక్యతా స్ఫూర్తిని కొనసాగించేందుకు అందరూ పాటుపడాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపా కృష్ణకిషోర్ అన్నారు. కెబిఎన్ కాలేజీ జాతీయ సేవా పథకం విభాగాల ఆధ్వర్యంలో సోమవారం జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్ స్వాతంత్ర్య సమరయోధునిగా, రాజకీయ వేత్తగా, కేంద్ర మంత్రిగా దేశాభ్యున్నతికి విశేష సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వంగల నారాయణరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ప్రోగ్రామ్ అధికారులు ఎం.సాంబశివరావు, వి.శేషగిరిరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

Tue, 01 November 2016
epaper.prajasakti.com/c/14